www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 సెప్టెంబర్ 2023
5
అన్నమయ్య



ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం

రాయచోటి: పట్టణంలోని బోస్ నగర్‌లో ఉన్న నారాయణ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలలో గెలిపొందిన విద్యార్థులకు ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం పాఠశాలలో నిర్వహించారు. కారక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ఏజీఎం డి.శంకర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సాధారణ ఎన్నికలు, ప్రభాసామ్యం నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తారన్నారు. అనంతరం ప్రిన్సిపల్ ఎస్ .ఖాదరవల్లి మాట్లాడుతూ దేశ భవిష్యత్తులో విద్యార్థుల పాత్ర కీలకమైందని అని తెలిపారు. కార్యక్రమంలో ఫోపీ స్కిల్ ట్రైనర్ విద్యాసాగర్, డీన్ మునరాజ్, వైస్ ప్రిన్సిపల్ సుగుణ వేణి, నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నాన్న ఆశయాలే నడిపిస్తున్నాయ్..

వైఎస్ఆర్‌కు సిఎం జగన్ నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

నాన్న ఆశయాలే సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో నన్ను చేయిపట్టి నడిపిస్తున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం కడప జిల్లా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఘననివాళులర్పించారు. తాడేపల్లి నుండి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్న సిఎం సతీమణి భారతితో కలిసి హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి విచ్చేశారు. అనంతరం తల్లి వైఎస్.విజయమ్మ, చిన్నాన్న వైఎస్.సుధీకర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి ముఖ్యమంత్రి జగన్ ఘనంగా నివాళులర్పించారు. ఘాట్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గెస్ట్‌హౌస్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన తిరిగి హెలికాప్టర్‌లో కడపకు చేరుకుని ప్రత్యేక విమానంలో తాడేపల్లికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ జకియాఖనం, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లిఖార్జునరెడ్డి, టి.జె..సుధాకర్ బాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, టిటిడి బోర్డ్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి.శివప్రసాద్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, ముఖ్య కార్యదర్శి ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్, సహాయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వరరెడ్డి, కలెక్టర్ వి.విజయ్‌రామరాజు, ఎస్‌పి అన్బురాజన్, జెసి గణేష్ కుమార్, ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, పులివెందుల ఆర్‌డిఒ వెంకటేశం, అదనపు ఎస్పీ తుషార్ డూడీ, అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ పాల్గొన్నారు.


వైఎస్ఆర్ ఘాట్ వద్ద తండ్రి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ బతికే ఉన్నాడు : షర్మిల

వైఎస్ఆర్ చనిపోయి 14 సంవత్సరాలైన తెలుగు ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు షర్మిల అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని వైఎస్ఆర్ సమాధి వద్దకు తల్లి విజయమ్మ, చిన్నాన్న సుధీకర్‌రెడ్డితో కలిసి షర్మిల నివాళులర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి వైఎస్ఆర్ అమలు చేసిన పథకాలను ప్రజలు మరిచి పోలేదని చెప్పారు. వైఎస్ఆర్ ది మంచి మనస్సు అన్నారు. వైఎస్ఆర్ అమలు చేసిన ప్రతి పథకం ప్రతి ఇంటికీ చేరినట్లు చెప్పారు. సోనియా గాంధీతో కలిసిన విషయంపై విలేకరులు షర్మిలను ప్రశ్నించగా పార్టీ విలీనంపై మాట్లాడడం ఇది సందర్భం కాదని మాటను దాట వేశారు. అనంతరం ఆమె కడప విమానాశ్రయం చేరుకుని విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.


వైఎస్ఆర్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు షర్మిల, విజయమ్మ

15వ ఫైనాన్స్ నిధులకు మోక్షం

- రూ.10.33 కోట్లు విడుదల
- నాలుగు పంచాయతీలకు నో

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు 15వ ఫైనాన్స్ నిధుల విడుదలకు మోక్షం లభించింది. కొన్ని నెలలుగా పంచాయతీ సర్పంచ్‌లు 15వ ఫైనాన్స్ నిధుల విడుదల కోసం నిరసన ప్రదర్శనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తోందని, ఫలితంగా తమ పంచాయతీల్లో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామనే వాదనతో ఆందోళనలు చేపట్టారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్, పిఎంఎస్ వ్యవస్థల సహాయంతో మొదటి విడత కింద రూ.10.33 కోట్లను రెండ్రోజుల కిందట పంచాయతీ ఖాతాలకు జమ చేసింది. జిల్లాలోని 35 మండలాల పరిధిలోని 557 పంచాయతీల్లో 553 పంచాయతీలకు విడుదల చేసింది. అన్‌టైడ్ కేటగిరీ కింద రూ.68.13 లక్షలు, టైడ్ కేటగిరీలో రూ.95.50 లక్షల చొప్పున విడుదల చేసింది. పంచాయతీల జనాభా ఆధారంగా నిధులను జమచేసినట్లు తెలుస్తోంది. నాలుగు పంచాయతీలను మినహాయించింది. కొండాపురం, పెద్దపల్లి, మాచిరెడ్డిగారిపల్లి, సి.గోపలాపురం పంచాతీయల్లో కొన్నింటికి ఎన్నికలు నిర్వహించని కారణంగా నిధులు జమ చేయలేదు. పంచాయతీలకు నిధులను నేరుగా విడుదల చేయడంతో పంచాయతీలకు సంబంధించిన కరెంటు బకాయిల చెల్లింపుల సమస్య తెరపైకి వచ్చే అవకాశం ఉంది. పంచాయతీ సర్పంచులు, పాలక వర్గాలు పేరుకుపోయిన విద్యుత్ బకాయిలను, అభివృద్ధి పనులను ఎలా సమన్వయం చేస్తాయోననే అంశం చర్చనీయాంశమైంది.

ఉర్దూ భాషాభివృద్ధే ధ్యేయం

- రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఉర్దూ భాషాభివృద్ధి అందరి ధ్యేయం కావాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. శనివారం స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాష ఎంతో మధురమైందని, భారతదేశంలో పుట్టి విశ్వవ్యాప్తంగా విస్తరించిన ఈ భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఉర్దూ భాషలో అభ్యసించిన వారు కూడా అత్యున్నత స్థాయి హోదాలలో ఉన్నారని, ఇతర భాషల కంటే ఉర్దూ భాషలో చదివిన వారికే ఎక్కువగా ఉపాధి అవకాశాలు వరిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో 30 కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, మిగిలిన ఆరు కేంద్రాల్లోనూ పది రోజుల్లో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఎంఒయూ చేసుకున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ కంప్యూటర్ శిక్షణకు రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని, వీరికి విడతలవారీగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా మైనార్టీల సంక్షేమ అధికారి ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను యువత సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. కంప్యూటర్ కోర్సుల శిక్షణ ప్రస్తుత సమాజంలో చాలా అవసరమని, కంప్యూటర్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా పట్టుదలతో సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎస్ఆర్ఎస్ ఇర్ఫాన్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిఎస్‌డిఒ హరికృష్ణ, నాయకులు రియాజుద్దీన్, గ్రంథాలయ అధికారి కరీం బాషా, సిటిసి ఇన్‌ఛార్జి దర్బార్ బేగం, రూటా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖాన్, ఉర్దూ ఉపాధ్యాయులు హాషీమ్, షరాఫత్ అలీ ఖాన్, మౌలానా ఇందాదుల్లా ఖాన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు :'బత్యాల'


సమావేశంలో మాట్లాడుతున్న బత్యాల

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఇసుక రీచ్‌లకు ఇచ్చిన లీజు గడువు ముగిసినా వైసిపి నాయకులు అక్రమంగా ఇసుక తవ్వకాలు చేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు ఆరోపించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట డివిజన్‌లోని చెయ్యేరు పరీవాహక ప్రాంతాలైన కుమ్మర నూనెపల్లె, బాలరాజుపల్లి, నారాయణ నెల్లూరు, శేషమాంబపురం, మందరం, కోమంత రాజపురంలలో ఇసుక రీచ్‌లకు ఇచ్చిన గడువు ఈ ఏడాది మార్చి 15 నాటికి పూర్తయిందన్నారు. వైసిపి నేతలు మాత్రం గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును సైతం పెడచెవిన పెడుతూ ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రీచ్‌లలో 25 నుంచి 30 అడుగులు లోతున ఇసుక తవ్వకాలు జరిపి పర్యావరణానికి హాని చేస్తూ బెంగుళూరు, చెన్నై, హైదరాబాదు వంటి నగరాలకు అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయల అక్రమార్జనకు పాల్పడుతున్నా అధికార యంత్రాంగం నిద్రపోతోందని ఆరోపించారు. వ్యవసాయ అవసరాలకు రైతులు పొలానికి ఎడ్లబండ్లలో ఇసుకను తోలుకున్నా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని, కోట్లాది రూపాయల ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వైసిపి నేతలను మాత్రం అడ్డుకోవడంలో పోలీసులు విముఖత చూపిస్తున్నారని పేర్కొన్నారు. జరుగుతున్న ఇసుక అక్రమాలపై ఇటీవల రీచ్‌ల వద్ద ఆందోళనకు దిగితే పోలీసులు తమనే అడ్డుకుంటున్నారు కానీ ఇసుక దొంగలపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య ఉనికిని ప్రశ్నిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులైన కలెక్టర్, విజిలెన్స్ ఎస్‌పి ఇసుక అక్రమ తవ్వకాలపై స్పందించి ఇప్పటివరకు వైసిపి నేతలు పాల్పడిన ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకుని ఇకమీదట అనుమతులు లేకుండా తవ్వకాలు జరపకుండా గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న రెండవ అదనపు జడ్జి శంకర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, జీవనాభివృద్ధి అనే అంశాలపై స్టెప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట రెండవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంపై నమ్మకంతో ముందడుగు వేయాలని సూచించారు. స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం వంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఎదగాలని తెలిపారు. పట్టుదల, కృషితో ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.వెంకట నరసయ్య మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ఇంతటి అమూల్యమైన కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు న్యాయమూర్తి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ త్వరలో జరగనున్న యూత్ ఫెస్టివల్ ప్రభుత్వ కళాశాలలోనే నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మేజర్ విజయభాస్కర్, కళాశాల సిబ్బంది మహబూబ్‌బాషా, రామకృష్ణ, శివరామిరెడ్డి, చంద్రమోహన్, చాన్‌బాష, కె.వి రమణ, పార్వతి, నాగరాజ పాల్గొన్నారు.

కలకలం

ప్రజాదృష్టి

ఇసుకాసురుల బరితెగింపు మరోసారి కలకలం రేపింది. గతంలో కమలాపురం నియోజకవర్గ నేత చేష్టల కారణంగా పోరుమామిళ్లకు చెందిన వైసిపి నాయకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. తాజాగా జమ్మలమడుగు నియోజకవర్గ నాయకుల మధ్య ఆధిపత్య రాజకీయాల్లో భాగంగా అధికార పార్టీకి చెందిన నాయకునిపై దాడి దశ నుంచి ఏకంగా కిడ్నాప్ చేసి గాయపరచడం వంటి ఘటనలతో కలకలం రేపిన సంగతి తెలిసిందే. జిల్లాలోని జమ్మలమడుగు, కమలాపురం, రాజంపేట, ప్రొద్దుటూరు నియోజకవర్గ కేంద్రాలుగా ఇసుకాసురుల చెలరేగిపోతున్నారు. వీరి ఆగడాలకు అడ్డుకట్ట పడనిదే భూగర్భశోకం తీరదు. ఇసుకాసురుల ఆగడాలన్నింటి వెనుక ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ఉండడం విస్మయాన్ని కలిగిస్తోంది. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలంలోని ఓ ఇసుక క్వారీ నుంచి మైనింగ్ నిబంధనలను బేఖాతర్ చేస్తూ సుమారు 10 నుంచి 12 మీటర్ల వరకు గుంతలు తవ్వి ఇసుకను కొల్లగొడుతుండడం దోపిడీకి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో ఎవరు అధికారం చేపట్టినా ప్రకృతి వనరులను చెరపట్టి కొల్లగొట్టి భారీగా సొమ్ము చేసుకునే యజ్ఞం పదేళ్లుగా సాగిపోతోంది. ఇసుక, మట్టి, ఎర్రచందనం, భూకబ్జాలను వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది జిల్లా పరిషత్ కార్యాలయంలో నీటి వనరులపై ఓ కామ్రేడ్ రచించిన పుస్తకావిష్కరణ సభలో ఓ రిటైర్డు జస్టిస్ ఇసుకను కొల్లగొట్టడం వల్ల నీటి వనరుల లభ్యతపై పెనుప్రభావం పడుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మేధావులు, బుద్ధిజీవుల నుంచి హెచ్చరికలు, ఆందోళనలు వినిపిస్తున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడం ఆందోళనకరం. ఆకులు కాలిన తర్వాత చేతులు పట్టుకున్నా ఉపయోగం ఉండదనే హితవు చెవికి ఎక్కడం లేదు. అంతులేని ధన దోపిడీకి కళ్లెం వేయాల్సిన తరుణం ఆసన్నమైందని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలోని మేధావులు, బుద్ధిజీవులు, విద్యావంతుల్లో చలనం రావాల్సిన అవసరం ఉంది. ఉత్తముల మౌనం వల్ల సమాజానికి తీవ్రహాని జరుగుతుందనే అంశాన్ని గ్రహించాల్సిన అవసరం ఏర్పడింది. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాజకీయ నాయకుల దోపిడీకి హద్దు పద్దూ లేకుండా పోతుంది. జిల్లాలోని అధికార పార్టీకి చెందిన చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు, అనుచరుల రూపంలో ఉండడం వల్ల జిల్లాకు చెందిన అధికారులు ఎటువంటి చర్యలూ తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వమే ప్రకృతి వనరులకు వాటిల్లుతున్న హానిపై స్పందించాల్సిన అవసరం ఉరుముతోంది.

– ప్రజాశక్తి - కడప ప్రతినిధి

4న ధర్నాలను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ధరలు తగ్గించి, ఉద్యోగాలు ఇచ్చి కరెంటు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న మండల కేంద్రాల వద్ద నిర్వహించబోయే ధర్నాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, తమ నిరసనను తెలియజేయాలని సిపిఎం జిల్లా కమిటీ తరుపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రోజు రోజుకీ నిత్యావసర వస్తువుల ధరలు అదుపు లేకుండా ఆకాశాన్నంటుతున్నాయని తెలిపారు. రూ.450 ఉన్న గ్యాస్ రూ.1200కు పెరిగిందని, కాయగూరలు, పప్పులు, నూనెలు 50 శాతం వరకు పెరిగాయన్నారు. ధరలను అదుపు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం బడా వ్యాపారుల కొమ్ముకాస్తున్నారని తెలిపారు. ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 నుండి నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసగిస్తూనే ఉన్నాయని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల పేరుతో మోదీ, జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్ ప్రభుత్వాలు యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.

'మిట్స్'లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో ఇఇఇ విభాగం పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ పూర్వ విద్యార్థులు వారి మనోభావాలను అందరితోనూ పంచుకున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. అనేక మంది మిట్స్ విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రయివేట్, కేంద్ర ప్రభుత్వ పరిశోధన రంగాలలో రాణిస్తున్నారని, ప్రస్తుత విద్యార్థులు వీరిని ఆదర్శముగా తీసుకొని అనేక రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. కళాశాలలో వారి తీపి జ్ఞాపకాలను అందరితోనూ పంచుకున్నారు. 1998లో స్థాపించిన ఈ కళాశాల త్వరలోనే 25 సంవత్సరంలో అడుగుపెడదని, ఎంతో మంది మేధావులు ఈ కళాశాల నుంచి తమ డిగ్రీలు పొంది ఉన్నత స్థాయిలో ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమల్ బాషా, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వరిలో చీడపీడలపై శిక్షణ

వాల్మీకిపురం: ప్రస్తుతం వరిని ఆశించిన చీడపీడల యాజమాన్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని అయ్యావారిపల్లిలో రైతులకు వరిని ఆశించే చీడపీడల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేడి వాతావరణం, పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం వలన వరిలో ఆకునల్లి ఉధృతి ఎక్కువగా ఉంటుందని, దీని నివారణ కోసం లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు ప్రోఫోనోపాస్ అనే మందును లేదా స్పైరో మెసిఫెన్ లీటర్ నీటికి ఒక మిల్లీలీటర్ చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. నల్లి ఆశించిన వరి ఆకుల వెనక భాగంలో గమనిస్తే అతి సూక్ష్మమైన తెల్లని నల్లిని ఉంటాయని, ఆకు నల్లి పురుగులు రసాన్ని పీల్చడం వలన ఆకుల పైభాగాన తెల్లని చిన్నచిన్న మచ్చలను గమనించవచ్చునన్నారు. ఆకుముడత పురుగు నివారణ కోసం 'ఫ్లూబెండియామైడ్' అనే మందును లీటర్ నీటికి 0.3 మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆకుముడతతో పాటు కాండం తొలుచు పురుగు సమస్య గమనిస్తే కోరాజన్ అనే మందును లీటర్ నీటికి 0.3 మిల్లీలీటర్లు చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. కూలీల కొరత సమస్యను అధిగమించడానికి కిసాన్ డ్రోన్ స్ప్రేయర్ వాడకం ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. తక్కువ సమయంలో సకాలంలో చీడపీడల నివారణకు ఉపయోగపడుతుందన్నారు. రాయితీపై ఈ అవకాశాన్ని రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రైతు విధిగా కొద్ది విస్తీర్ణంలోనైనా రాగి, కొర్రసామ లాంటి చిరుధాన్య పంటలను సాగు చేయాలని సూచించారు.

టిడిపి కార్యకర్త మృతికి 'సుగవాసి' నివాళి

రాయచోటి: సంబేపల్లి మండలం రౌతుకుంట గ్రామం కుమ్మరపల్లిలో ఉప్పు నాగభూషణం తండ్రి, సీనియర్ తెలుగుదేశం కార్యకర్త ఉప్పు నారాయణస్వామి మృతికి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, టిడిపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు సుగువాసి శ్రీనివాసులు, మన్నెరు రామాంజనేయులు పాల్గొన్నారు.

రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్

వాల్మీకిపురం: ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌కు హాజరయ్యే రోగుల వివరాలను సంబంధిత డిఇఒలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్ సూచించారు. శనివారం మండలంలోని తాటిగుంటపల్లిలోని ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎన్‌సిడి, సిడి సర్వే పూర్తి చేయాలని, ఓపి పూర్తయిన తర్వాత మధ్యాహ్నం ఆ గ్రామంలో మంచానికి పరిమితమైన రోగులు, హైరిస్క్ గర్భవతులు ఉన్న ఇళ్లను సిబ్బందితో సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మానస, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సిబ్బంది ముజీబ్, వలిసాహెబ్, పుష్పలత, రెడ్డెమ్మ, 104 సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : 'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలందరికీ ప్రజారంజక పాలన అందిస్తున్నామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని టి.సాకిరేవుపల్లి, వడ్డిపల్లి, మాధవరంపల్లి గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పేద వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో కృషి చేస్తున్నారని, పార్టీలు, ప్రాంతాలు, కులాలు, మతాలు చూడకుండా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ (కురబలకోట)

ఓటర్ల పరిశీలనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ గిరీష అన్నారు. శనివారం మండలంలోని అంగళ్లులో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలనలో భాగంగా బిఎల్‌ఒలు, రెవెన్యూ అధికారులు రూపొందిస్తున్న ఓటరు జాబితా రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పక్కాగా పరిశీలించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా రూపొందించాలనిమ పేర్కొన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, డెత్, రిపీటెడ్, డబుల్ ఓటర్లు, నూతన ఓటర్ల నమోదు తదితరాలపై అధికారులు రూపొందించిన జాబితాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్. ఇంటింటి పరిశీలనపై స్థానికంగా ఇళ్లకు వెళ్ళి జాబితాలోని ఓట్ల వివరాలపై ఆరా తీశారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఇంటింటి పరిశీలనపై ఓటరు జాబితాను నిర్దేశించిన ఫార్మేట్లో సక్రమంగా రూపొందించకపోవడంతో సంబంధిత సిబ్బందిపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదు. వారి పరిధిలో బిఎల్‌ఒలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలి. బాధ్యతాయుతంగా విధి నిర్వహణ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. బిఎల్‌ఒల పనితీరును ప్రతిరోజు తగు పర్యవేక్షణ చేయాలని డిప్యూటీ తహశీల్దారును ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్‌ఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ కుమార్, అంగళ్లు స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి, డిటి నవీన్, ఎన్నికల సిబ్బంది, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అంగళ్లు సచివాలయాన్ని కలెక్టర్ గిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు.



అరకొర నీటితో పంటను తడుపుతున్న రైతులు

వేరుశనగ రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

వేరుశనగ పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిరిపురి రామచంద్ర డిమాండ్ చేశారు. శనివారం లక్కిరెడ్డిపల్లి మండలం బూడిద గుట్టపల్లి గ్రామం పరిధిలోని వ్యవసాయ పొలాలను వారు పరిశీలించారు. వర్షాభావంతో ఎండిన పంటలను రైతులు చూపించి ఆవేదన వ్యక్తం చేశారు. రైతు మోటుపల్లి రెడ్డిశేఖర్ మాట్లాడుతూ నాలుగు ఎకరాలలో వేరుశనగ పంటను సాగు చేసానని ఎకరానికి రూ.50 వేలకు పైగా ఖర్చు అయిందని ఇప్పుడు పంట సాగు పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని తెలి పారు. జులైమొదటి వారంలోనే వేరుశనగ విత్తనం వేశానని ఆ తరువాత చినుకుజాడలేదని లేద న్నారు. పంటంతా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పెట్టుబడి కూడా చేతికి దక్కే పరిస్థితి లేదన్నారు. గ్రామం పరిధిలో మొత్తం ఇదే పరిస్థితి నెలకొందని చిన్న రెడ్డన్న అనే మరో రైతు తెలిపారు. చిన్న అనే రైతు ఎకరంలో వేరుశనగ సాగు చేశాను పంట ఎండిపోతుంటే చూడలేక గొంతు తడుపుకునే నీటితో పంటను పైపులతో తడుపుతున్నామని ఆవేదం వ్యక్తం చేశారు. విద్యుత్ కూడా సరిగా ఉండడం లేదన్నారు.బూడిద గుమ్మడికాయలు సాగుచేసిన ధర్మా రెడ్డి మాట్లాడుతూ పంట వేసినప్పుడు నుంచి వర్షం లేక కాయలు దిగుబడి రాక సైజు రాక పంట ను పొలం పైన వదిలేసి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతుసంఘం జిల్లా కార్యదర్శి సిరిపురి రామచంద్ర మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పాలకులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ తో రైతులను వ్యవసాయ కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు మోటుపల్లి రెడ్డిశేఖర్, చిన్న రెడ్డన్న, భారతమ్మ పాల్గొన్నారు.

సర్పంచ్ భర్తపై దాడి అమానుషం : టిడిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

టిడిపి సర్పంచ్ భర్త పై దాడి అమానుషమని, దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. కురబలకోట మండలం, దాదంవారిపల్లి టిడిపి మహిళా సర్పంచ్ అమరావతమ్మ భర్త వెంకటరమణారెడ్డి(65) పై ముదివేడులో కొంతమంది కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని అన్నారు. తీవ్రంగా గాయపడ్డ వెంకటరమణారెడ్డిని స్థానికులు గమనించి మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఈ ఘటనలో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాదంవారిపల్లి గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి, శివారెడ్డి చెరువులో వలలతో చేపలు పడుతుండగా సర్పంచ్ భర్త ఇప్పటికే ఆ చేపల చెరువును వేరే వారికి వేలం ద్వారా అప్పగించడం జరిగిందన్నారు. మీరు చేపలు పట్టవద్దని చెప్పినందుకు, తమనే ఆక్షేపిస్తావా అని దాడి చేయడం హేయనీమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముదివేడు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి

పిఎంవివైఎస్‌పై గిరిజనులకు అవగాహన

ప్రజాశక్తి-పీలేరు

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్రోలేమా అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన కార్యక్రమంలో భాగంగా శని వారం గిరిజనులు అత్యధి కంగా నివసిస్తున్న బండ్లవంక, కోటపల్లి, ఎర్రంరెడ్డిగట్టు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీ, బిసిలకు వృత్తి దారుల కోసం సబ్సిడీతో కూడుకున్న రుణం మంజూరు చేయబడుతుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి కుల వృత్తిదారులైన వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, చర్మకారులు, తాపీ పని చేయువారు తదితర వృత్తి దారులకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో శిక్షణ ఇచ్చి రుణాలు ఇవ్వబడు తాయని అన్నారు. గిరిజనులకు పడవల తయారీ, బుట్టల తయారీ, చాపల తయారీ, చేపల వల తయారీ దారులకు ఆగస్టు 4వ తేదీ నుంచి ఆన్లైన్లో దర ఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న వెంటనే జిల్లా అధికారులు సమ గ్ర సర్వే ద్వారా అర్హులైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 15 రోజుల ఉచిత శిక్షణ ఇచ్చి, రోజుకు రూ.500 భృతి ఇవ్వబడుతుందని అన్నారు. శిక్షణ అనంతరం రూ.15 వేలు విలువ గల కిట్, మొదటి విడతగా రూ.లక్ష రుణం, అది తిరిగి చెల్లించిన వెంటనే రెండోవిడతగా రూ.2లక్షలు కేవలం ఐదు శాతం వడ్డీతో రుణం ఇవ్వబడుతుందన్నారు. ఈపథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసిలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వెంట రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు విజయకుమార్, గిరిజనులు మహేష్, రామాంజులు, ఆర్.టి.సి సహదేవ, జయ పాల్గొన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు మరో అవార్డు వరించింది. గత జనవరి నెల 18న జాతీయస్థాయిలో అహ్మదాబాద్‌లో జరిగిన బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ అవార్డులు సాధించిన కుమారి షేక్ ఆసిఫా, షేక్ హఫ్సా అనన్య మరో విశిష్ట అవార్డు వరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ సొసైటీ డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ వారు నిర్వహించిన వార్షిక సైన్స్ అవార్డు పురస్కారంలో భాగంగా ఎన్ఎస్సీపీలో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఇందులో పాల్గొన్న రాష్ట్రస్థాయిలోని ప్రైవేటు పాఠశాలలో ప్రథమ స్థానం పొందారు. ప్రశంసాపత్రంతోపాటు అలాగే వారి ఉన్నత విద్య పూర్తి అయ్యే వరకు ప్రతి సంవత్సరం రూ.5వేలు ఉపకార వేతనం అందజేస్తామని తెలిపారు. విద్యార్థులతోపాటు వీరికి శిక్షణ ఇచ్చిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాల సైన్స్ టీచర్ ఎన్.ప్రశాంతిను సన్మానించారు. డైరెక్టర్ వి.లోహితరెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బి.రవీంద్ర విద్యార్థులను అభినందించారు.

బాడీ బిల్డర్‌కు 'కొనిరెడ్డి' అభినందనలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక గాంధీ రోడ్‌లో ఉన్న యు అండ్ ఐ ఫిట్నెస్ జిమ్ సెంటర్‌లో మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన ఇండియా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ బాడీ బిల్డింగ్ పోటీలో టైటిల్ గెలిచిన స్థానిక రాజారెడ్డిని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి సన్మానించారు. అనంతరం కొనిరెడ్డిని మన ప్రజా సేవా సమితి సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా శివచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో బాడీ బిల్డర్ మిస్టర్ ఇండియా స్వర్ణ పతకం కైవసం చేసుకోవడం గర్వకారణమన్నారు. కొనిరెడ్డి ఫౌండేషన్ ద్వారా రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలను ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో తేదీని ఖరారు చేసి ప్రకటిస్తామన్నారు. మన ప్రజా సేవా సమితి, యు అండ్ ఐ జిమ్ ఫిట్నెస్ సెంటర్ కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రొద్దుటూరులో బాడీ బిల్డర్ పోటీలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఆయూబ్ ఖాన్, యు అండ్ ఐ మాస్టర్ రాజారెడ్డి, హరి యాదవ్, జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా 'వైఎస్ఆర్' వర్ధంతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని, ప్రజానేతగా అందరి హృదయాల్లో నిలిచిపోయారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 14వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మండలంలోని టి.సాకిరేవుపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. స్థానిక ఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సర్పంచ్ గంగులమ్మ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండలంలోని చింతపర్తి, గండబోయనపల్లిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు వాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణమ్మ, చింతల శివానంద రెడ్డి, నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీమ్, రవి, శీనా, కిరణ్ కుమార్, ఫారుఖ్, చెంగల్ రెడ్డి, ఆనంద, రవి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య , మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీరుల్లా ఆధ్వర్యంలో స్థానిక మూడు రోడ్ల కూడలిలోని వైఎస్ విగ్రహానికి గజ మాలలు వేసి జోహార్ వైయస్ఆర్ అంటూ నివాళు లర్పించారు. కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచులు వెంకట్ నారాయణరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య, ఉపసర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని దిగవ బస్టాండ్ సర్కిల్లో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు మాలిక్ ఆధ్వర్యంలో వైఎస్.రాజశేఖరరెడ్డికి నివాళులర్పించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ అమీర్‌సబ్, ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కంచి కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, పెద్దమాలిక్, ముజీర్, జాఫర్, సంకుసబ్జీ, ముటుకు శ్రీరాములు, ఢిల్లీ, మధుకర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, అంజనమ్మ, అయూబ్, తాకాటం వారి పల్లి వెంకటరమణ,కందుకూరి సీనప్ప, పవన్ మహేష్, పూల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ వెంకటరమణ, సీనప్ప పాల్గొన్నారు. **రామాపురం :** మండల కేంద్రమైన రామాపురంలో వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి వైఎస్ విగ్రహానికి పూలామలవేసి నివాళులు అర్పిచారు. మాజీ ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, సూరం వెంకటసుబ్బరెడ్డి, సర్పంచ్ అయోధ్యపురం నాగభూషన్ రెడ్డి, వెంకటరెడ్డి ,మార్రెడ్డి శ్రీధరరెడ్డి, మహేశ్వర్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, వడ్డెర సంగం డైరెక్టర్ తిరుపతి ఆంజనేయులు,పెంచలరెడ్డి, వైస్ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, బాబు, శివశంకర్ ఎంపిటిసి రేఖం నారాయణ, రఘు, అర్ల సుబ్బాయ్య, శంకర్ రెడ్డి, చలమారెడ్డి, నాగేంద్ర రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చెన్నారెడ్డి,రవి, హుసేన్,చెన్నారెడ్డి, ఇంతియాజ్, అయూబ్, జఫ్ఫార్,చిన్నరెడ్డి, కత్తిఫ్ పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** ఎంపిపి నరసిం హులు, సింగల్‌విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్.ఐ రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమో హన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, ఎంపిటిసిలు రెడ్డి వెంకటేష్, వెంకటరమణ, సర్పంచులు, నాయకులు నరేంద్రరెడ్డి, శశిధర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, హేమంత్, నాగరాజా, కొండగాళ్ల రమణ, నవీన్, బొట్టు రమణ, వీరనాల మాణిక్యం, కార్యకర్తలు పాల్గొన్నారు. **వీరబల్లి:** వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 14 వర్ధంతి సందర్భంగా మండల వ్యాప్తంగా గుర్రప్పగారిపల్లి, బస్టాండ్ కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వీర నాగిరెడ్డి, శ్రీరాముల రెడ్డి, కొండూరు సుబ్బరామరాజు, చమర్తి సుబ్బరామరాజు, సర్పంచులు నేతి ఆంజనేయులు, నాగిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు. **కలికిరి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న వైఎస్ విగ్రహానికి జడ్‌పిటిసి పద్మజారు లోకవర్ధన్, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, సహకార బ్యాంక్ చైర్మన్ నల్లారి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, సర్పంచ్లు వెంకటరెడ్డి, గంగయ్య యాదవ్, కాటబాబు, ఎంపిటిసి ప్రదీప్‌రెడ్డి, నాయకులు హరి, వేంపల్లి ఖాదర్ బాషా పాల్గొన్నారు. **కలకడ:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కొనియాడారు. మండల బస్టాండ్ కూడలిలో గౌరవ మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, లీడర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందలూరు :** స్థానిక బస్టాండ్ కూడలిలోని వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులతో కలిసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మండల ఉపా ధ్యక్షులు అనుదీప్, సౌమ్యనాథ దేవాలయ మాజీ చైర్మన్ సౌమిత్రి చంద్రనాథ్, వైసిపి మండల అధ్యక్షులు అన్నంనాగేంద్ర, మాజీ ఎంపిపి లక్ష్మీనరసయ్య , జిల్లా వక్స్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** స్థానిక 14వ వార్డు వైసిపి కార్యాలయంలో కౌన్సిలర్ షేక్ షబానాతో కలిసి వైఎస్ఆర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వార్డులో అర్హులైన వృద్ధులకు భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. **కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో :** ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్.రాజశేఖర్ రెడ్డిఅని కాంగ్రెస్ పార్టీ మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. బెంగళూరు బస్టాండ్ కూడలిలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వై.సురేంద్ర రెడ్డి, మీనా కుమారి, ఎస్.మహబూబ్ పీర్ పాల్గొన్నారు.



వాల్మీకిపురం : వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కలకడ : వైఎస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్



కలికిరి : వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు



రాజంపేట : రక్తదానం చేస్తున్న ఎల్లటూరు శ్రీనివాసరాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మన్నూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్‌కల్యాణ్ జన్మదిన వేడులను ఘనంగా నిర్వహించారు. ఎల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మెగా రక్తశిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద యెత్తున జనసైనికులు, యువకులు, వీర మహిళలు పాల్గొని రక్తదానం చేశారు. జనసైనికులకు గాజుగ్లాసు గుర్తుతో ఉన్న టీషర్టులను పంపిణీ చేశారు. అనం తరం ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు భవన నిర్మాణ కార్మికులతో కలిసి సహభంక్తి భోజనం చేసి, వికలాంగులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివా సరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ జన సైనికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పవన్‌ను ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందు తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఆరు మండలాల జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **వీరబల్లి :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని బస్టాండ్ ఆవరణంలో జనసేన పార్టీ నాయకుడు గుగ్గిళ్ళ నాగార్జున ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముఖరం చాన్, రాజంపేట నియోజకవర్గ యువనాయకుడు అతికారి దినేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున, వెంకటేష్, రూప, శ్రీనివాసులు, జయరామయ్య, అనిల్ కుమార్, కిషోర్, శేషు, సూరి, ఆర్కే ,విజయ్, వెంకటరమణ, సిద్ధ నాగయ్య జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్ ఆధ్వర్యంలో పవన్ జన్మఇన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్‌సింగ్, తోటకల్యాణ్, నాయకులు ఆఫ్గాన్, ఆఫ్రీజ్, కళ్యాణ్, సాంబశివ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లి నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాసుచౌదరి, జనసేనపార్టీ ఇన్ ఛార్జి స్వాతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనం తరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, జిల్లా జాయింట్ సెక్రటరీ సనాఉల్లా, సెక్రటరీ గజ్జల రెడ్డెప్ప, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేం ద్ర, మదనపల్లి రూరల మండల అధ్యక్షులు గ్రానైట్ బాబు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని రెడ్డిపల్లి వద్ద మండల జనసేన నాయకులు పసుపులేటి వెంకట రమణ ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఐదుగురు పేద విద్యార్థులకు రూ.5వేల చొప్పున అందిం చారు. కార్యక్ర మంలో ఆలం రమేష్, డాక్టర్ వెంకట సుబ్బ య్య, కారుమంచి సం యుక్త, వరికూటి నాగరాజు, పగడాల వెంకటేష్, నల్లం శెట్టి యానాదయ్య, బీదం నవీన్, శంకరయ్య, ప్రకాష్, పగడాల మని, కుప్పాల జ్యోతి, ముద్దపోలు సభా పతి, పసుపులేటి రమణ కార్యకర్తలు పాల్గొన్నారు. **గాలివీడు :** గాలివీడు జన సేన మండల అధ్యక్షులు గేట్‌బాబ్జి అధ్వర్యంలో పవన్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుదర్శన్, ప్రదీప్, ఇంతియాజ్, హమీద్, మల్లికార్జున పాల్గొన్నారు.



రాజంపేట : కేకు తినిపించుకుంటున్న జనసేన నాయకులు

పల్లెబాటలో సమస్యలు పరిష్కారం : వైసిపి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వైసిపి పాలనలో సమస్యల పరిష్కారం కోసమే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్లబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శంకర్‌నాయక్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపిపి అనసూయమ్మ లు తెలిపారు. శనివారం కోటకొండ, ఎగువ సుగాలి తాండాలో పంచాయతీలలో సర్పంచులు అరుణ, తులసమ్మ ఎంపిటిసి సభ్యు రాలు కవితల ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం జరిగింది. ఇంటింటికి వెళ్తూ ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమ స్యలను సంబంధిత అధికారులతో అక్కడికక్కడే పరిష్కరించారు. రాష్ట్రంలో రాజకీయాలకు కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పల్లెలు గ్రామాల అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నియోజకవర్గాన్ని ఇప్ప టివరకు చరిత్రలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చారన్నారు. ప్రతిపల్లెకు రోడ్డు సౌకర్యం మౌలిక వసతులు కల్పించిన ఘనత ఎమ్మెల్యే అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లయ్య కొండకు రోడ్డు సౌకర్యంతో పాటు ఆలయ పున్నపు నిర్మాణం చేసి చరిత్రలో చెరగని ముద్ర పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కిందన్నారు. మరో మారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మో హన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా ద్వారకనాథ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, చైర్మన్ భార్గవ్‌రెడ్డి, ఎంపిడిఓ సురేంద్రనాథ్, ఎటిఎం గంగాధర్, ఎపిఓ అంజనప్ప, నాయకులు పద్మనాథరెడ్డి, మల్లికా ర్జున, తాళ్ల చంద్రశేఖర్, వైఎస్ ఎంపిపి కరీం, రమణారెడ్డిలు పాల్గొన్నారు.



పల్లెబాట కార్యక్రమంలో వైసిపి నాయకులు



వరి పంటలో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

వరి సాగుకు విద్యుత్ సరఫరా చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-రామాపురం

వరి పంట సాగుకు 9 గంటలు పాటు విద్యుత్తు సరఫరా సక్ర మంగా ఇవ్వాలని లేకుంటే నిరసన కార్యక్రమం చేపడతామని రాచపల్లె టిడిపి నాయకులు మదనమోహన్, రవికుమార్, చాన్‌బాషా, గంగిరెడ్డి యువరాజు, రవీంద్రరెడ్డి, సుబ్బరామ్, నాగేందర్‌రెడ్డి, జయ న్నలు అన్నారు. మండలంలోని రాచాపల్లి పంచాయతీ లోని రైతు వీర నాగయ్య సాగుచేసిన వరి సాగు పంటలో వారు శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రాచపల్లె గ్రామంలో వంద ఎకరాలు పైగా వరి పంటసాగు చేశారని ఈ వరి పంట సాగు కోసం రైతులు ఎకరాకు రూ.30 వేలు నుంచి రూ.40 వేల వరకు ఖర్చు చేసి పంట సాగు చేస్తే ప్రభుత్వం 9 గంటల కరెంట్ అని కనీసం మూడు గంటలకు కూడా సక్రమంగా వదలకు పోవడంతో పంట పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది గంటల పాటు విద్యుత్ కరెంటు సరఫరా చేస్తే పంట చేతికి వస్తుందని లేనిపక్షంలో పంట ఎండ పోయే దశలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి రైతులను మూడు గంటలు కాకుండా తొమ్మిది గంటలు విద్యుత్తు సరఫరా సక్రమంగా వచ్చే విధంగా చూడాలని రైతులు కోరారు.



విద్యార్థులకు వ్యాయామం నేర్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు వ్యాయామం ఎంతో అవసరం

ప్రజాశక్తి-కలకడ

విద్యార్థులకు వ్యాయామ విద్య ఎంతో అవసరం అని ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. మండల కేంద్రమైన పలకడ గుర్రంకొండ రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో వ్యాయామంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు వ్యాయామం చేయటం ఎంతో అవస రమని తెలిపారు.విద్యార్థులకు విద్య, వ్యాయామం, క్రీడలు, పాటలు ఎంత అవసరమన్నారు.వ్యాయామం వల్ల విద్యార్థులకు ఉత్సాహం, ఉల్లాసం రావడం జరుగుతుందని తెలిపారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-వీరబల్లి



నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి

పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ కొత్త పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపిపి గాలివీటి రాజేం ద్రనాథ్‌రెడ్డి అన్నారు. శని వారం ఎంపిడిఓ మల్లీ శ్వరీ ఆధ్వర్యంలో ఎంపి టిసిలు, సర్పంచులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎంపిడిఓ మల్లేశ్వరి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 5345 పెన్షన్లు ఉన్నాయి. రూ.1.46 కోట్లు మండలానికి పెన్షన్ డబ్బు వస్తుందన్నారు. ఫింగర్ ప్రింట్ పడని వాళ్ళకి, కంటితో స్కాన్ చేసి పింఛన్ ఇస్తామన్నారు. మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రూ.500 పింఛన్ ఇస్తే టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు రూ.2వేలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ.2750 వకు పెంచుకుంటూ వచ్చారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.



సౌమ్యనాథుని సన్నిధిలో భూమన కరుణాకర్ రెడ్డి

సౌమ్యనాథుని సన్నిధిలో టిటిడి చైర్మన్

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధిగాంచిన సౌమ్యనాథ స్వామిని తిరుపతి ఎమ్మెల్యే, టిటిడి చైర్మన్ భూమనకరుణాకర్‌రెడ్డి శనివారం దర్శిం చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్ర సాదాలు అందించారు. నందలూరు పంచాయతీలోని స్వగ్రామమైన ఈదరపల్లి చేరుకొని గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి క్షేమ సమాచారాలను అడిగి తెలు సుకున్నారు. గ్రామస్తులు శ్రీరాములు, సుబ్బరామయ్య, కనకరాజు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

స్థానిక పట్టణంలోని ఎస్‌బివిడి కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హర్షవర్ధిని కళాశాలకు ఫీజుకు ఇబ్బంది పడుతుం డటంతో విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో బుదారపు సతీష్ రూ.5వేలుఆర్థిక సాయం అందించారు. కోశాధికారి నరసింహులు మాటా ్లడుతూ నగదును ప్రిన్సిపల్ అద్దేపల్లి బాలాజీకి అందించినట్లు తెలిపారు.

క్రైం కార్నర్

ఘర్షణపై కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

ఘర్షణపడి మహిళను గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసినట్లు బః౹ళి తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని నడిమి చర్ల పంచాయతీ అగ్రహారానికి చెందిన లేబాకు విజయలక్ష్మిని ఆమె అన్న, వదినలు రామకృష్ణ, భూలక్ష్మిలు కలిసి ఇంటి విషయంగా ఘర్షణ పడ్డారని చెప్పారు. ఈ ఘర్షణలో విజయలక్ష్మి అన్న వదినలు మాకు సంబంధించిన ఇంటిలో నీవు ఎలా ఉంటావని ఘర్షణపడి ఇటుకరాయితో దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు ఆమె అన్న రామకృష్ణ ,వదిన భూలక్ష్మిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.